నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 11 మార్చి 2025 | పేజీలు 8


# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్‌లో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కావలి గ్రీష్మ నామినేషన్ దాఖలు ప్రక్రియలో మంత్రి నారా లోకేష్‌తో కలిసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. సోమవారం అసెంబ్లీలో నామినేషన్ ప్రక్రియ జరగగా.. కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాల్గొని మద్దతు తెలియజేశారు. నామినేషన్ వేసిన కావలి గ్రీష్మకు ప్రశాంతిరెడ్డి అభినందనలు తెలియజేశారు.

## రెండేళ్ల బీఎడ్‌కు బదులు ఒక ఏడాది
# బీఎడ్ కోర్సు ప్రతిపాదించిందా !



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

జాతీయ ఉపాధ్యాయ మండలి (ఎన్‌సీటీఈ) రెండేళ్ల బీఎడ్‌కు బదులుగా ఏడాది బీఎడ్ కోర్సు ప్రతిపాదించింది వాస్తవమేనా.. అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆయన లోక్‌సభలో దీనిపై పలు ప్రశ్నలు వేశారు. 2014లో ఏడాది బీఎడ్ కోర్సును ఆపివేసి ఇప్పుడు తిరిగి ప్రారంభించడానికి గల కారణాలు ఆరా తీశారు. బిఎడ్. కోర్సును అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాలన్న ప్రతిపాదన ఉందా.. అని వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం.. నాలుగేళ్ల మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీలకు సమానమైన కోర్సు పూర్తి చేసినా.. లేదా ఏదొక స్పెషాలిటీలో మాస్టర్స్ డిగ్రీ పొందినా, లేదా ఆ స్పెషాలిటీలో సబ్జెక్ట్ టీచర్ కావాలనుకునే ఉపాధ్యాయ విద్యార్థుల కోసం ఒక ఏడాది బీఎడ్ ప్రవేశపెట్టడం తప్పనిసరి అన్నారు. ఎన్ఈపీ 2020 ప్రకారం ఎన్‌సీటీఈ నిబంధనలు, 2025 పేరుతో నిబంధనలు, ప్రమాణాలను రూపొందించిందన్నారు. వీటిని ఈ ఏడాది ఫిబ్రవరి 20న పబ్లిక్ నోటీసు ద్వారా పబ్లిక్ డొమైన్‌లో ఉంచినట్లు వివరించారు. ఎన్ఈపీ 2020 నిర్దేశించిన ప్రకారం ఎన్‌సీటీఈ నిబంధనలు, 2025 ముసాయిదాలో పేర్కొన్న విధంగా బీఎడ్ అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాల్సి ఉందన్నారు. ఎన్‌సీటీఈ నిబంధనలు, 2025 ముసాయిదా దశలో ఉన్నందున ఇప్పటివరకు ఇనిస్టిట్యూషన్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానించలేదని స్పష్టం చేశారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యసాధనకు కార్యాచరణతో
# పని చేయాలి
### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 12 నెలలపాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రకటించిందని చెప్పారు. ఆ మేరకు ప్రతినెల మూడో శనివారం జిల్లాలో ఆయా శాఖల పరిధిలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి నెలా ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛాంధ్ర థీమ్ మేరకు ఆ నెలలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముందుగానే ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు యాక్షన్ ప్లాన్‌ను ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకు ముందుగానే అందించాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్వచ్ఛాంధ్రపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు స్వచ్ఛంద కార్యక్రమాలను ప్రత్యేకంగా పర్యవేక్షించి, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలులో జిల్లాస్థాయి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, డస్ట్ బిన్ల వినియోగం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మొదలైన స్వచ్ఛాంధ్ర అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. డీఆర్‌డీఏ, డ్వామా, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, విద్యాశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖ, పిడి హౌసింగ్ మొదలైన శాఖలు ప్రధానంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై డాక్యుమెంటరీ రూపొందించి, ఫోటోలు అందించాలని -మిగతా 2లో

# యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండి
### శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



- కోవూరు నియోజకవర్గంలో 30 వేల మంది గిరిజనులు
- గిరిజన కాలనీలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్ సెంటర్స్ ఏర్పాటు చేపట్టండి
- దళిత బిడ్డల కోసం స్కిల్ సెంటర్ పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించండి

సచివాలయ స్థాయిలో ఒక నోడల్ ఆఫీసర్ నియమించి గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి

వివరాలు 7లో

## సూపర్ సిక్స్ పథకాలు కాదు..
# సూపర్ డూప్ పథకాలు !

- మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షపాతి
- 'యువత పోరు'ను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గృహంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. యువత పోరుబాట అనే కార్యక్రమాన్ని ఈనెల 12న వీఆర్సీ సెంటర్ నుండి ఉదయం 10 గంటలకు నెల్లూరులో కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని -మిగతా 2లో

## 3182 మెట్రిక్ టన్నుల
# ధాన్యం కొనుగోలు



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 3182.520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 571.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతులందరూ కూడా ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోకుండా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు
- ప్రతి సోమవారం అర్జీదారులకు భోజన సదుపాయం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో ఉదయభాస్కర్ రావు, డ్వామా పీడీ గంగా భవాని, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**అర్జీదారులకు భోజనం సదుపాయం :**

ప్రతి సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో అర్జీలు అందజేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించారు. ప్రతి సోమవారం అర్జీదారులకు మధ్యాహ్నం భోజనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం పట్ల అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**లష్కర్లను నియమించాలని వినతి :**

రైతుల పంట పొలాలకు నీళ్లు వదిలేందుకు లష్కర్లు లేనందున రైతులు చాలా నష్టపోతున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు ఎస్‌కె మహబూబ్, దుంపల సుబ్బారావు, కమలాకర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదని, 2023-24లో లష్కర్లు లేనందున 20 టీఎంసీల నీరు వృథా అయ్యాయని చెప్పారు. రైతుల పొలాలకు సక్రమంగా నీళ్లు అందించేందుకు వెంటనే లష్కర్లను నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు.

**రాష్ట్రంలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి :**


రాష్ట్ర విభజన అనంతరం మన రాష్ట్రానికి అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లేనందున దూరవిద్య విద్యార్థులు, సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారని అధ్యయన కేంద్రాల్లో పని చేసే సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. హైదారాబాద్‌కు అంబేద్కర్ విశ్వవిద్యాలయం చెందినందున ఈ సంవత్సరం ఏకంగా ఆంధ్రప్రదేశ్‌లో అడ్మిషన్లు నిలిపివేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. గడిచిన మూడేళ్లుగా మన రాష్ట్రంలోని అంబేద్కర్ యూనివర్శిటీ అభ్యాసక కేంద్రాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లకు, సిబ్బందికి జీతాలు కూడా నిలిపివేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ వర్శిటీలో అడ్మిషన్లు పొందిన సుమారు 2 లక్షల మంది మన రాష్ట్ర విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలోనే అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**పరిష్కార వేదికకు 309 అర్జీలు..**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 309 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 133, మున్సిపల్‌శాఖకు సంబంధించి 30, సర్వేకు 13, పంచాయతీరాజ్ శాఖకు 16, పోలీసు శాఖకు 43, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 9 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శనగ క్వింటాలుకు రూ.5650 మద్దతు ధర ప్రకటించిన ప్రభుత్వం

## జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్



**అనంతపురం కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 2024-25 రబీ సీజనులో 8666 ఏకర్లలో శనగ పంటను సాగు చేశారని, ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్న శనగ పంట కు ఒక క్వింటాలుకు రూ. 5650 కనీస మద్దతు ధరగా ప్రకటించిందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో శనగపంట మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్నయెడల మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రల ద్వారా నేరుగా రైతుల వద్ద నుంచి శనగ పంటను కొనుగోలు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందుకు గాను రైతులు ముందుగా తమ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ-పంటలో నమోదు కాబడిన విస్తరణ అనుసరించి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 11 నుండి 10 రోజుల వరకు (మార్చి 20 తేదీ వరకు) జరుగుతుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత రైతుల వివరాలను క్రోడీకరించి ముందుగా చిన్న, సన్నకారు రైతుల నుండి తదుపరి మాత్రమే పెద్ద రైతుల నుండి పంట ఉత్పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు నుంచి రోజుకు 25 కింటాలు పంట ఉత్పత్తిని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ పంట ఉత్పత్తిని బాగుగా ఆరబెట్టుకుని నాణ్యత ప్రమాణాలకు తగినట్టుగా, తేమ శాతం 14 శాతం కన్నా తక్కువ ఉండేటట్లు చూసుకుని తమకు కేటాయించబడిన కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొని రావాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆధారంగా రైతులకు ముందస్తుగా కొనుగోలు తేదిలను కేటాయించడం జరుగుతుందని, ఆయా తేదీలలో కొనుగోలు కేంద్రం ఇంచార్జిని సంప్రదించి పంట ఉత్పత్తిని తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతుల పంట ఉత్పత్తిని జల్లెడ వేసి తేమ శాతం, ఇతర నాణ్యత ప్రమాణాలకు తగినట్లుగా ఉన్నయెడల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన పంట ఉత్పత్తిని మార్కెఫెడ్ సమకూర్చిన నూతన గోనె సంచులలోనికి మార్చుకొని రైతుల గోనె సంచులు తిరిగి ఇవ్వబడతాయని, ఖాళీ గోనె సంచులను ముందుగా రైతులకు ఇవ్వడం జరగదన్నారు. కొనుగోలు చేయబడిన శనగ పంటకు, గిడ్డంగి వద్ద ఆమోదించిన సరుకు మాత్రమే సంబంధించిన నగదును 15 రోజులలో రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు తమ ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలను వాడుకలో ఉండునట్లు సరి చూసుకోగలరని కోరారు. రైతులకు ముఖ్యమైన విషయం ఏమిటంటే.. నాణ్యత ప్రమాణాలు పాటించని, రంగు మారిన శనగలు కొనుగోలు చేయబడవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు గరిష్టంగా.. తేమ శాతం 14 శాతం, ఇతర వ్యర్థపదార్థాలు ఒక శాతం, ఇతర పప్పు దినుసు గింజలు 3శాతం, దెబ్బతిన్న పప్పు దినుసు గింజలు 3 శాతం కొద్దిగా దెబ్బతిన్న, రంగులేని పప్పు దినుసు గింజలు 4 శాతం, పక్వానికి రాని, ముడత/ కుచించకపోయినా పప్పు దినుసు గింజలు 6శాతం, ఇతర శనగ పంట రకాల గింజలు 2 శాతం, పురుగు పట్టిన పప్పు దినుసు గింజలు 4 శాతం మించి ఉండరాదన్నారు.

## పత్తి రవీంద్రబాబు పార్థివ దేహానికి ఎంపీ నివాళి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేవీఆర్ పెట్రోల్ బంక్ వద్ద గల శాంతి అపార్ట్‌మెంట్‌లో సాయినాథ్ అండ్ కో అధినేత, శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ పత్తి రవీంద్రబాబు పార్థివ దేహానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. రవీంద్ర బాబు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు కార్యాచరణతో పని చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

సూచించారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజలకు చేరువయ్యేలా చేపట్టాలని, జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తయారు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, డీఆర్‌డీఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజు కుమారి, గంగాభవాని, వేణుగోపాల్, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, డీఈవో బాలాజీ రావు, డీటీసీ చందర్, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, జిల్లా సర్వే అధికారి నాగశేఖర్ పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు కాదు.. సూపర్ డూప్ పథకాలు !



*(మొదటి పేజీ తరువాయి)*

నెల్లూరు జిల్లా ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నెల్లూరు జిల్లాలో యువత ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, వాగ్దానాలను నెరవేర్చారని, ఎక్కడా కూడా పేదలకు అన్యాయం జరగకుండా ఉద్యోగాల విషయంలో కూడా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని, చెప్పింది చెప్పినట్లుగా నెరవేర్చడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలని ఇంకా అనేక రకాలైన మోసపూరితంగా వాగ్దానాలు ఇచ్చి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి సూపర్ డూప్ పథకాలుగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు పది మాసాలు అవుతున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇంతవరకు అమలుపరచకపోగా గత ప్రభుత్వం వలన ఎన్నో ఇబ్బందులు పడ్డామని, అందుకని ఈ పథకాలు ఇవ్వలేకపోతున్నా మని ఒక మోసపూరితమైన మాటలతో ప్రజలను నమ్మిస్తున్నారే కానీ, ప్రజలకు స్పష్టత ఇవ్వటం లేదని తెలిపారు. ఒక కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంత మందికి తల్లి వందనం పథకం ఇస్తానని వాగ్దానం చేశారు. నిరుద్యోగ భృతిని ఇస్తానన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెడతామని, ఎన్నో మోసపూరితమైన మాటలతో ప్రభుత్వం ప్రజలను నమ్మించి వంచించారని, ప్రభుత్వం వచ్చిన అతి తక్కువ కాలంలో వ్యతిరేకత ప్రజల్లో ప్రారంభమైందని, గత ప్రభుత్వమే మేలని ప్రజలు అంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని లేకపోతే ప్రజల పక్షాన పోరాడేందుకు వైసిపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కావలి వైసీపీ నాయకులు, రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త మైనింగ్ లీజులు మా ఊరిలో వద్దు

**సెంటు భూమి లేని దళితులను గుర్తించండి**

**సొంత ఊరిలో వారికి పొలం లేదు.. బయట వారికి వందల ఎకరాలా ఇదెక్కడ న్యాయం**



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోతహసిల్దార్ కార్యాలయం వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం సోమవారం సైదాపురం మండలంలోని, ఉటుకూరు గ్రామంలో ఎం/ఎస్ వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీ లీజు రద్దయిన భూములకు మాదిగులకు యాజమాన్య హక్కు కల్పించాలని, భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను దళితలకు ఇతర పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సైదాపురం తహశీల్దారు కార్యాలయం వద్ద దళితులతో కలిసి ధర్నా చేసి సైదాపురం తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డీపీ పోలయ్య మాట్లాడుతూ.. ఉటుకూరు గ్రామంలో ఎం/ఎస్ వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి గ్రామ సర్వే నెం.3, 20, 25-1, తురిమెర్ల గ్రామ సర్వే నెం.460, 461 లలో 178.82ట్లు భూమిని ప్రభుత్వం మైనింగ్ లీజుకు మంజూరు చేసియున్నారు. మైనింగ్ లీజు గడువు తేది.15.08.2023 నాటికి ముగిసినది అన్నారు. సదరు భూమిలో మాదిగలు భూమిని ఆక్రమించి చెట్టు పుట్ట తొలగించే క్రమములో పోలీసు వారు మాదిగలను భూమిలోనికి వెళ్ళనివ్వకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తక్షణమే తహశీల్దారు వారు స్పందించి మైనింగు లీజు రద్దైన భూములను పరిశీలించి మాదిగలకు వ్యవసాయం చేసుకొనుటకు అవకాసం కల్పించి వారికి యాజమాన్య హక్కు కల్పించాలని అయన కోరారు. అలాగే ఉటుకూరు గ్రామంలో భూస్వాముల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ఆక్రమణలనుండి తొలగించి భూమి లేని నిరుపేదలైన మాదిగులకు ఇతర పేదలకు భూమిని పంచి ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య, ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) నాయకురాలు బి.మమత, నాయకులు పి.పెంచలయ్య, పి.కోటయ్య, ఎ.అంకయ్య, ఎ.బాబు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ కోర్టులో న్యాయ పరిధిని సమీక్షించాలి

**పోరుగు రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాన్ని ఏపీలో కూడా అమలు చేయాలి ఎమ్మెల్యే కావ్య**



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రజలకు న్యాయవ్యవస్థలో సత్వరంగా న్యాయం జరిగేలా చూడాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. జూనియర్ సివిల్ కోర్టు కేసుల పరిధిని సమీక్షించాలని అలాగే న్యాయవ్యవస్థలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకెళ్లారు. జూనియర్ సివిల్ కోర్టులో ప్రాంసరీ నోట్లు, ఇతర డాక్యుమెంట్లపై కేసులు పది లక్షల వరకే తీసుకునే విధంగా పది లక్షలకు పైగా వచ్చే కేసులు సీనియర్ సివిల్ కోర్టు పరిధిలోకి వెళ్లేలా చూడాలని కోరారు. ఈ విధానం పోరుగు రాష్ట్రాల్లో ఉన్నట్లు తెలిపారు. జూనియర్ సివిల్ కోర్టులో 20లక్షలకు కేసులు వేస్తున్నందున కేసులు ఎక్కువ న్యాయం జరగాలంటే ఆలస్యం అవుతుందన్నారు. ఈ కేసుల పరిష్కారానికి అసాంఘిక శక్తులు వద్దకు వెళుతున్నట్లు గుర్తు చేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 10లక్షలకు కేసులను పరిధి తగ్గించాలని అంతకుమించి ఎక్కువ విలువ ఉంటే కేసులన్నీ సీనియర్ సివిల్ కోర్టుకు పంపించే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్లో సరస్వతీ పూజ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్లో సామవారం ఉదయం 8:00 నుండి 11:00 వరకు సరస్వతీ దేవి పూజ, 11:00 నుండి 1:00 వరకు నూతనంగా లిటిల్ స్లేట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్షరాభ్యాసం జరిపి విద్యార్థులందరికి స్లేట్‌లు తల్లిదండ్రుల సమక్షంలో అందించడం జరిగింది. మధ్యాహ్నం 2:00 నుండి 4:00 వరకు యూకేజీ, 5 క్లాస్ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ డే తల్లిదండ్రుల సమక్షంలో అంగరంగ వైభవంగ జరిపించారు. తొలుత సరస్వతీదేవి పటానికి పూలమాలలతో అలంకరించారు. మామిడితోర ణాలతో, అరటి పిలకలతో అలంకరించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో హాజరయ్యారు. వేదపండితులచే సరస్వతీదేవి పూజను ఘనంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కరస్పాండెంట్ గంగవరపు కామాక్షి మాట్లాడుతూ.. తమ స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించాలని కోరుకుంటూ చదువుల తల్లి సరస్వతీదేవికు పూజచేయడం ఆనవాయితీగా, వస్తుందన్నారు. ఈ ఏడాది తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించాలని పదో తరగతి చదువుతున్న పిల్లలందరికి ఎగ్జామ్ స్టడీ కిల్స్ అందించారు. ఆ సరస్వతీదేవి కటాక్షములు విద్యార్థులందరికీ లభించాలని కోరుకుంటున్నానని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తెలియజేశారు.

## గర్భవతులకు ఆహార ప్యాకెట్ల అందజేత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గర్భవతులకు సోమవారం అప్పసముద్రం ఆరోగ్య కార్యకర్త ఎండీ మన్సూర్‌అలీ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆహార ప్యాకెట్లను వైద ్యడు ఠాగూర్ అందజేశారు. గర్భవతులకు ఆహార ప్యాకెట్లు అందించిన మన్సూర్‌అలీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో శివకుమారి, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆనంతో 27వ డివిజన్ వైసీపీ నాయకులు బేటి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా నియమితులైన కెసరి శ్యామ్ సింగ్ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతారెడ్డిపాళెం ఆనం నివాసం నందు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆనం విజయకుమార్ రెడ్డి నూతనంగా నియమితులైన కెసరి శ్యామ్ సింగ్‌ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీద బ్రదర్స్‌కు అభినందనలు తెలిపిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యేల కోటా నుంచి తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన సీనియర్ టీడీపీ నేత బీదా రవిచంద్ర యాదవ్, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావుని సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బరాయుడు మర్యాదగా పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారికి పదవి రావడంతో ఎంతో సంతోషంతో తను వర్గీయులు ఉన్నారు. అంతేకాకుండా పార్టీలో కష్టపడిన వ్యక్తికి గుర్తించి ప్రముఖ స్థానాన్ని అందించిన తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాలేపాటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఎం ప్రజా చైతన్య యాత్రలు

**పన్నులు వాయిదాల పద్ధతిలో చెల్లించేందుకు వెసులబాటు కల్పించాలి**



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గ సీపీఎం ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా 53వ డివిజన్ వెంకటేశ్వరపురం వాటర్ ట్యాంక్ ఏరియాలో సోమవారం ఉదయం ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలపై ప్రజలను కలిసి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్న సీపీఎం నాయకులు ఇంటి పన్నులు, కొళాయి పన్నులు క్రమబద్ధీకరణ పేరుతో భారీగా పెంచుతున్నారని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నెల్లూరు నగర ప్రజలు తెలిపినట్లు అన్నారు. ఇంటి పన్నులు, కుళాయి పన్నులు నెల్లూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం లేకుండా భారీగా పెంచడం చట్ట విరుద్ధమని తెలిపారు. బకాయిలు ఒక్కసారిగా చెల్లించమని ప్రజలపై కార్పొరేషన్ అధికారులు చేస్తున్న వేధింపులను తక్షణమే ఆపి వాయిదాల పద్ధతిలో చెల్లించేందుకు వెసులబాటు కల్పించాలని కోరారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 166 ప్రత్యేక టీంలు వేసి ప్రజలపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని, ఖజానా నింపడమే ధ్యేయంగా పెట్టుకున్నారని తెలిపారు. మంచినీళ్లు ఇవ్వలేని అధికారులు కొళాయి పన్నులు ఎలా కట్టమంటారు. మౌలిక సదుపాయాల కల్పన పై చిత్తశుద్ధి లేదు సమీక్ష లేకుండా క్షేత్ర స్థాయిలో ప్రజల గోడు పట్టించుకోకుండా వారి పైన భారం మోపుతున్నారని తెలిపారు. పరిపాలన తీరు మారకపోతే ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలు చేపడతామని సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తెలిపారు.

# 12న వైసీపీ యువత పోరు కార్యక్రమం : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మార్చి 12వ తేదీన వైసీపీ ఆధ్వర్యంలో పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు యువత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి నివాసం నందు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు అండగా ఉండాలని ఫీజు పోరుపై యువత పోరు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులను నమ్మించి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఉన్నత విద్యను అందించి పథకాలు అమలు చేసింది. విద్యార్థుల జీవితాలను నాశనం చేసింది కూటమి ప్రభుత్వం, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల జీవితాలను నాశనం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారు. జగన్ తెచ్చిన పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి చేయాలని డిమాండ్ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు



**కమిషనర్ సూర్యతేజ**

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 120 మైక్రోన్లకన్నా తక్కువ స్థాయి గల సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, విక్రయం తదితరాలను నిషేధిస్తున్నట్లు కమిషనర్ సూర్యతేజ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీదారులు, రిటైలర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని నిషేధించిన ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీని ఇక నుంచి కచ్చితంగా ఆపివేయాలని కమిషనర్ హెచ్చరించారు. క్రమం తప్పకుండా ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై దాడులు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలకు భారీ స్థాయిలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఆస్తిపన్ను, తాగునీటి కొళాయి పన్ను, ఖాళీ స్థలం పన్ను బకాయిలు ఉన్నవారు ఈనెల చివరిలోపు పన్నులను పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ సూచించారు. నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాలు, పార్కుల ఏర్పాట్లు, రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తున్నామని, పన్నులను సకాలంలో చెల్లించి ప్రజలు కూడా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్దిష్ట సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-11, హౌసింగ్-20, టౌన్ ప్లానింగ్-18, రెవెన్యూ-9, పబ్లిక్ హెల్త్-2, అకౌంట్స్-3, అప్స్-1, ఎస్టాబ్లిష్మెంట్-2, మొత్తం 66 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ. నందన్, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టెంపాడులో రమేష్ ఆగడాలను అరికట్టాలి : సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామం మట్టెంపాడు నందు ఎలాంటి హక్కులు లేకపోయినా దొంగ పట్టాలు సృష్టించి సర్వే నంబర్ 3లోని ఇనాం భూములను ఆక్రమిస్తున్న రాచమల్లు రమేష్‌ను ఖాళీ చేయించాలని కోరుతూ సీపీఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్ మాట్లాడుతూ.. రాచమల్లు రమేష్ అనే వ్యక్తికి ఎలాంటి హక్కులు లేకపోయినా గతంలో రూరల్ మండల రెవెన్యూ అధికారిగా పని చేసిన ధర్మయ్య రద్దు చేసిన పట్టాలను చూపించి 15ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేసి మామిడి మొక్కలు నాటాడని ఇది చాలక రూరల్ తహసిల్దార్ 145 సెక్షన్ పెట్టి ఉన్నప్పటికీ మరో చోట ఊర్లోకి పోయే 20 అడుగుల వెడల్పు గల దారిని ఆక్రమించి గెస్ట్ హౌస్ నిర్మిస్తూ మరో 20 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేయాలని చూస్తున్నాడని ఇది చాలా దుర్మార్గమని అన్నారు. కాబట్టి భూ ఆక్రమణదారుడు రాచమల్లు రమేష్‌ను అక్కడ నుంచి ఖాళీ చేయించి మట్టెంపాడు గ్రామాన్ని కాపాడాలని సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు గుంటి నాగరాజు, గుడి రవీంద్ర శ్రీపతి వెంకయ్య ఎన్ని రమణయ్య, చెరుకూరు రామయ్య, దువ్వూరు పెంచలయ్య, దువ్వూరు మస్తాన్, గిరిబాబు, కవిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**▸ కూటమి నేతలు వెల్లడి**



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతుందని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు విడవలూరులో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతులకు మహిళలకు అండగా నిలబడింది కేవలం కూటమి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రైతులను, మహిళలను మోసం చేయడంతోనే వారికి ప్రజలు బుద్ధి చెప్పి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. అలాంటివారు ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయటం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా ప్రజలకు అమలు చేసి తీరుతామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీధర్ రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు, నాయకులు శ్రీహరిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చైతన్య, సత్యంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల నీటిని సముద్రం పాలు చేస్తారా ?

**▸ గౌరవరం మేజర్ ఏఈ తీరుపై చర్యలు తీసుకోండి**



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టుకొని, సరైన రీతిలో పంటల సాగుకు వినియోగించి పంటలు పండేందుకు కృషి చేయాల్సిన అధికారి విచ్చలవిడిగా నీటిని విడుదల చేసి సముద్రం పాలు చేయడం మంచి పద్ధతి కాదని సీపీఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఇందుకు నిదర్శనం కావలి కాలువ పరిధిలోని గౌరవరం మేజర్ అన్నారు. గౌరవరం మేజర్ పరిధిలో 20 రోజుల క్రితమే వరి పంటలు కోశారని, అయినా కూడా ఇప్పటికీ గౌరవరం మేజర్‌లో సోమశిల జలాలు ఏఈ విడుదల చేశారని, గడ్డి మోపులు ఉన్న పొలాలలో ఈ నీరు చేరి రైతన్నల పాలిట ఇబ్బంది కలిగిందన్నారు. ఈ సంవత్సరం వరి పైరు ఎదగక, పశువులకు వరిగడ్డి అందదం కష్టమైన తరుణంలో, అరకొరగా ఉన్న గడ్డి కూడా నీటిపాలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేజర్ గుండా సోమశిల జలాలు సముద్రం పాలవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు రెండవ పంటగా పత్తి సాగు కోసం ఏఈకి ముడుపులు చెల్లించారని ఆయన ఆరోపించారు. అందువలననే అవసరానికి మించి గౌరవరం మేజర్ కు నీటిని ఏఈ విడుదల చేశారని, ఉన్నతాధికారులతో ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బలిజేపల్లి కోరారు.

# హైస్కూల్‌లో ఘనంగా సరస్వతి పూజ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జడ్పీ హైస్కూల్లో సోమవారం సరస్వతి దేవి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ఫణీంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని హెచ్ఎం, ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే జరిమానాలు విధించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు వ్యర్థాలను అందజేయకుండా బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి, వారికి భారీ జరిమానాలు విధించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పర్యవేక్షణలో భాగంగా 14వ డివిజన్ స్థానిక బాలాజీ నగర్, ఏసీ నగర్, ద్వారకమయి నగర్, శ్రీనగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్‌విజిఎస్ కాలేజీ రోడ్డుపై చెత్త వేస్తున్న వాహనములు గుర్తించి పెనాల్టీలు విధించవలసినదిగా, అక్కడ చెత్త వేస్తున్న వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి, నిరంతర పర్యవేక్షణ జరిగేలా సిబ్బందిని నియమించాలని, కాలువల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి వారికి పెనాల్టీ విధించవలసినదిగా పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. అలహాబాద్ నుంచి వచ్చిన చెత్త సేకరణ వాహనం పనితీరును నేడు 14వ డివిజన్ నందు నిర్వహిస్తున్నామని, తదుపరి పని తీరు బాగున్న యెడల ఇంకా కొన్ని వెహికల్స్ తెప్పించి నెల్లూరు నగరంలో చెత్త సేకరణ కోసం ఉపయోగిస్తామని తెలియజేశారు. ఈ వాహనాలు పూర్తిగా వాతావరణ కాలుష్య రహితమని, ఎలాంటి డీజల్, పెట్రోల్ అవసరం లేకుండా కరెంటు చార్జింగ్ ద్వారా నడుస్తుందని తెలియజేశారు. అనంతరం ఏసీ నగర స్తూపం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌ను పర్యవేక్షించారు. వాటర్ ట్యాంకు రిపేర్లను వెంటనే చేయించవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఏసీ నగర వద్ద భవన నిర్మాణమునకు సంబంధించి వ్యర్థాలు రోడ్డుకు అడ్డంగా ఉండటాన్ని గమనించిన కమిషనర్ భవన యజమానులకు నోటీసులు జారీ చేసి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డుపై నిర్మించిన తాత్కాలిక షెడ్డును తొలగించాలని, కాలువలపైన జరుగుతున్న భవన నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయవలసిందిగా, నగరపాలక సంస్థకు సంబంధించిన ఓపెన్ సైట్లకు ప్రహరీ గోడలను నిర్మించి స్థలములు అన్యాక్రాంతం కాకుండా చూడవలసినదిగా, నగరపాలక సంస్థ అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవన నిర్మాణంను నిలిపి వేయవలసిందిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ద్వారకామయి నగర్ వద్ద కల్వర్టుల నిర్మాణము కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్



అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని కొన్ని ఫ్లోర్ పాయింట్స్ వద్ద చెత్త వేయకుండా ఆ ప్రదేశాలలో తులసి మొక్కల కుండీలను ఏర్పాటు చేసి, ప్రజలకు ఇక్కడ చెత్త వేయరాదు అనే సందేశంతోపాటు అవగాహన కల్పిస్తున్నందుకుగాను శానిటేషన్ సిబ్బంది కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, ఎస్ఈ రామ్మోహన్ రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, డీఈఈలు రఘురాం, ముజాహిద్దీన్, ఏసీపీ ప్రకాష్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, సర్వేయర్ కామేశ్వరరావు, స్థానిక నాయకులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఉధారమైన సహాయం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ నందవరం విద్యార్థులు ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ సహకారంతో నెల్లూరులోని జనహిత వాత్సల్య ఫౌండేషన్కు సోమవారం 25వేల రూపాయలు విరాళంగా అందించి ఉదారతను, మానవీయతను చాటుకున్నారు. విద్యార్థుల ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అయినటువంటి సిహెచ్ కళావాణి విద్యార్థుల్లో సానుభూతిని, మానవీయతను పెంపొందించేందుకు, తాము పొందిన పాకెట్ మనీలో కొంత భాగాన్ని పొదుపుగా ఉంచి అనాథ పిల్లలకు సహాయం చేయాలని ప్రేరేపించారు. ఈ ఆలోచనను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా స్వీకరించి తన తల్లిదండ్రులతో పంచుకున్నారు. తల్లిదండ్రులు కూడా దీనికి పూర్తి మద్దతునిస్తూ తమ పిల్లల్లో మంచితనాన్ని సామాజిక బాధ్యతను



పెంపొందించేందుకు ప్రోత్సహించారు. పాఠశాల అధ్యాపక వర్గం కూడా ఈ మంచి కార్యక్రమానికి తమ సహా యాన్ని అందించగా సరసా శ్రీనివాస్ కుమార్ ప్రత్యేకంగా ప్రధాన పాత్ర పోషించారు. ఈ హృదయపూర్వక విరాళం విద్యార్థుల్లో ఉన్న సానుభూతి మానవీయత సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న ప్రయత్నాలు కూడా సమాజంలో గొప్ప మార్పులను తీసుకు రాగలవని ఈ ఉదాహరణ స్పష్టంగా నిరూపిస్తోంది.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్పేటలోని వివిధ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ ఆశీస్సులతో ఏఎస్ పేట జనసేన పార్టీ అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో మార్చి 14 జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఎస్ పేటలోని జడ్పీ హైస్కూల్ మోడల్ పాఠశాల ఠాగూర్ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే అట్టలు, పెన్నులు స్కేల్ లను నెల్లూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ కృష్ణారెడ్డి రవి, జమీర్ చదలవాడ హరీష్ కుమార్ చదలవాడ మృదుల, సంగం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకుడు ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భానుకిరణ్ జనసేన పార్టీ ఆత్మకూర్ టౌన్ నాయకులు గడ్డం వంశీ కుమార్, జనసేన పార్టీ ఆత్మకూరు రూరల్ నాయకులు వెంకటేశ్వర్లు చేతుల మీదగా పంపిణీ చేశారు. అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు ఆత్మకూరు నియోజకవర్గ నాయకుల చేతుల మీదుగా జనసేన పార్టీ ఆవిర్భావ పోస్టర్లను ఆవిష్కరించారు. ఏఎస్పేట మండలం నుంచి భారీ ఎత్తున ఆవిర్భాసభకు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట మండలం నాయకులు భాను చంద్ర, కోటయ్య, నయబ్, చంద్రారెడ్డి, నవాజ్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణపట్నం గ్రామపంచాయతీలో ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడు తుందని కృష్ణపట్నం గ్రామ సచివాలయం మత్స్య శాఖ సహాయకులు వెంకటేశ్వర్లు సోమవారం మేజర్‌న్యూస్‌కు తెలియజేశారు. జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ఆక్వా రైతులందరూ తప్పనిసరిగా ఈ సదస్సుకు హాజరు కావాలని సహాయకులు విజ్ఞప్తి చేశారు. ఆక్వా సాగుపై ప్రభుత్వ పరమైన నిబంధనలు, ఆక్వా జోన్ తదితర అంశాల పైన చర్చ కొనసాగుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే కాకర్లను కలిసిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను సోమవారం రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలే పార్టీ సుబ్బా నాయుడు మర్యాదపూర్వకంగా విజయవాడలో కలిశారు. అనంతరం కొద్దిసేపు రాజకీయాల గురించి చర్చించుకున్నారు. వీరితోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి జెన్ని రమణయ్య, ఉదయగిరి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## కేతుగ్రస్థ సంపూర్ణ చంద్రగ్రహణంతో ఇబ్బందులు లేవు

▶ జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 14వ తేదీన ఏర్పడుతున్న కేతు గ్రస్థ సంపూర్ణ చంద్రగ్రహణం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రజలు భయపడవలసిన అవసరం ఏమాత్రం కూడా లేదని జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ అన్నారు. సోమవారం ఆయన ఈ విషయంపై మేజర్‌న్యూస్‌కు సమగ్ర వివరాలు పంపారు. గ్రహణం ఉదయం 9.27 నిమిషాల నుండి మధ్యాహ్నం 3.29 నిమిషాల వరకు ఉంటుందని అయితే ఈనేపధ్యంలో భారతదేశంలో ఏ ప్రాంతంలో కూడా గ్రహణం కనపడదు అని చెప్పారు. గ్రహణ నియమాలు పాటించాల్సిన పరిస్థితి లేదన్నారు. ఆలయాలు మూసివేసిన అవసరం లేదన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు గ్రహణ నియమాలులేవని జ్యోతిష శిరోమణి పేర్కొన్నారు. హెూలీ పండుగ, సత్యనారాయణ స్వామి వ్రతాలు, లక్ష్మీ పూజలను నిరభ్యంతరంగా జరుపుకోవాలని జ్యోతిష శిరోమణి పేర్కొన్నారు.

### ఎన్ఐఓటి సందర్శించిన వీఎస్‌యూ ప్రతినిధులు

# అవగాహన ఒప్పందం కోసం చర్చలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు) ప్రతినిధులు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటి)ను సందర్శించి, సముద్ర పరిశోధన, సాంకేతికత రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, మెరైన్ బయాలజీ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం.హనుమారెడ్డి, డాక్టర్ చి.వెంకట్రాయులు, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ సుజయ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వీఎస్‌యు, ఎన్ఐఓటి మధ్య విద్యార్థులు, పరిశోధకుల కోసం సహకార అవకాశాలపై చర్చించారు. ఎన్ఐఓటి ఆధునిక సౌకర్యాలను వినియోగించి విద్యార్థులు పరిశోధనలు చేయడంపై దృష్టి సారించారు. అలాగే, మెరైన్ బయాలజీ, సముద్ర సాంకేతికత రంగాల్లో కొత్త ప్రాజెక్టులను ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఐఓటి డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ రామకృష్ణన్, సైంటిస్ట్ డాక్టర్ జి.ధరణి, డాక్టర్ ఎన్‌వి వినీత్ కుమార్, డాక్టర్ వి.సచితానందం, డాక్టర్ వీఎన్ఎస్ దేవిరామ్ గర్లపాటి పాల్గొన్నారు. విద్యార్థులకు సముద్ర పరిశోధనలో అనుభవాన్ని పెంపొందించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయుక్తంగా ఉంటుందని, భవిష్యత్తులో మరింత విస్తరించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం చెంచుగాని పాలెంలో సోమవారం దాన్యం కొలుపై కేంద్రాల మీద రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి తహసిల్దార్ పి.శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యం పుట్టి 19,700 ఇస్తున్నామన్నారు. సాధారణ రకాలకు 100 కేజీలకి 2,300 రూపాయలు గ్రేడ్ ఏ రకనికి క్వింటాల్ 2003 ఇరవై రూపాయలు ధర ఉందని వివరించారు. అయితే తేమశాతం 17 కన్నా ఎక్కువ ఉన్నచో ధాన్యాన్ని కొలువు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. దాన్యం కోసం బోని సంచులు రవాణా కోసం లారీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దాన్యం కోతకు రెండు రోజుల ముందుగా రైతు సేవా కేంద్రాలని వీఏఏల ద్వారా షెడ్యూల్ చేయించి తేమశాతాన్ని ఎంచుకొని గోతాలు తీసుకోవాలని సూచించారు. లారీలు మిల్లులకు వెళ్లి దించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ధాన్యాన్ని అమ్మదల్చిన రైతులు గ్రామ వ్యవసాయ జూనియర్ కోఆపరేటివ్ బ్యాంక్ వాళ్ళు ఏర్పాటుచేసిన పీపీసీ టెక్నికల్ అసిస్టెంట్ను సంప్రదించి ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. అంతేకాకుండా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల క్షుణ్ణంగా రైతులందరికీ అవగాహన కల్పిస్తూ, వారికి కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు ఉన్న అసౌకర్యం కలిగిన వెంటనే తహసిల్దార్‌ను సంప్రదించాలని తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల పని భారాన్ని తగ్గించాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** సర్వేల పేరుతో పంచాయితీ కార్యదర్శులపై అధిక పని భారాన్ని ప్రభుత్వం మోపుతుందని బోగోలు మండల పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. సర్వేల పేరుతో పంచాయతీ కార్యదర్శులపై విధిస్తున్న పని భారంపై బోగోలు మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ఎంపీడీవో సుబ్రమణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో పంచాయితీ కార్యదర్శులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సెలవు దినాలలో కుటుంబ సభ్యులతో గడపలేని పరిస్థితి వచ్చిందని, అనారోగ్యాలకు గురవుతున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ద్వారా నిర్వహించే సర్వేలు మిస్సింగ్ సిటిజన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వే, హౌస్ హోల్డ్ జియో టాకింగ్ సర్వే, పి4 సర్వే, డెత్ రి వెరిఫికేషన్ సర్వే, పాస్ సర్వే, లెదర్ ఆర్డినెన్స్ సర్వే, ఎన్‌పీసీఎల్ లింకేజ్ సర్వే,0-6 సంవత్సరాల పిల్లల ఆధార్ మిస్సింగ్ సర్వే, నాన్ ఏపీ రెసిడెన్షియల్ సర్వే, విలేజ్ అసిస్టెంట సర్వే, విలేజ్ ప్రొఫైల్ సర్వే ఇలా మొత్తం సుమారు 13 సర్వేల పేరుతో సిబ్బందిపై అధిక భారాన్ని ప్రభుత్వం వేస్తుందని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులుగా ఇంటి పన్ను, కులాయి పన్ను, లైసెన్సులు, లీజు వసూళ్లు వంటి పనులు చేయవలసి ఉండగా ఇలా సర్వేల పేరుతో అధిక భారాన్ని మోపుతున్నారని ప్రభుత్వం ఇకనైనా పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



## యువకుడిని ఆశీర్వదించిన తారక్‌నాథ్‌రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 12వ తేదీ వివాహం జరుగనున్న యువకుడు బైనబోయిన ప్రశాంత్‌కుమార్‌ను యువపారిశ్రామికవేత్త, బిఎస్ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటిట్రస్ట్ చైర్మన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి సోమవారం ఆశీర్వదించారు. సీనియర్ జర్నలిస్ట్ బైనబోయిన వెంకటేశ్వర్లు-రమాదేవిల కుమారుడు ప్రశాంతకుమార్ వివాహం జరుగనున్న సందర్భంగా తారక్‌నాథ్‌రెడ్డి వారి ఇంటికెళ్ళి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తన కుమారుడిని ఆశీర్వదించిన తారక్‌నాథ్‌రెడ్డికి వెంకటేశ్వర్లు, కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : తహసిల్దార్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలనుండి అందేఅర్జీల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు తహశిల్దారు వి.సుధీర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన తమ కార్యాలయంలో ప్రజావిజ్ఞప్తులవేదిక కార్యక్రమం నిర్వహించి పలువురినుండి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యల గురించి అర్జీదారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావిజ్ఞప్తుల వేదికను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, సమస్యలు పరిష్కారం కావాలన్న లక్ష్యంగా ఏర్పాటు చేయగా ప్రతి సోమవారం తాము నిర్వహి స్తున్నామని ఆయన తెలిపారు. అర్జీలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదుచేసి చట్టబద్ధత కల్పిస్తామని, సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. రికార్డులు, అనుభవాలు, అర్హతలు ఆధారంగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసిల్దారు సుధీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ పాలనాధికారి కె.శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, పలువురు అర్జీదారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరమ్మకు అవార్డు అభినందనీయం : కమతం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయసంఘం (ఏపికాట్వా) జిల్లా ఉపాధ్యక్షురాలు, ఉపాధ్యాయిని, రచయిత, సాహితీవేత్త పార్లపల్లి నాగేశ్వరమ్మకు హైదరాబాదుకు చెందిన విమలసాహితీసంస్థ అవార్డు బహూకరించడం అత్యంత సంతోషదాయకమని కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు తెలిపారు. నాగేశ్వరమ్మ ఉత్తమ ఉపాధ్యాయినిగా, అంతర్జాతీయ కలంఛాంపియన్‌గా గతంలో పురస్కారాలు పొంది తాజాగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో విమలసాహితీసంస్థ ద్వారా అవార్డు స్వీకరించారన్నారు. గృహిణిగా, ఉపాధ్యాయినిగా, కాట్వా నాయకురాలుగా, రచయితగా, సాహితీవేత్తగా అత్యంత ప్రతిభ చూపుతూ చిత్తశుద్ధిగా విధులను, చురుగ్గా నాయత్వం వహిస్తుండడం అత్యంత సంతోషదాయకమని సుబ్బారావు పేర్కొంటూ నాగేశ్వరమ్మకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## అర్జీలకు ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారం : ఆర్డీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావిజ్ఞప్తులవేదిక సందర్భంగా ప్రజలనుండి అందే అర్జీల్లోని సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. సోమవారం ఆమె తమ కార్యాలయంలో ప్రజావిజ్ఞప్తుల వేదిక కార్యక్రమం నిర్వహించి పలువురినుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత సమస్యలను గురించి అర్జీదారులతో చర్చించారు. వాటిని పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె వారికి తెలిపారు. ఈసందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావిజ్ఞప్తులవేదిక కార్యక్రమంలో ప్రజలనుండి అందే అర్జీలను ప్రత్యేకంగా రికార్డుల్లో నమోదు చేస్తామని, చట్టబద్ధత ఉంటుందన్నారు. అన్ని సమస్యలను సంబంధిత అధికారులకు పంపించి రికార్డులు ఆధారంగా, అర్హతల ఆధారంగా, అనుభవం ఆధారంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పావని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యలు తమకు తెలియజేశాక అర్జీదారులకు సమాచారం అందజేస్తామని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, హ్టాల్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మనాభరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎస్సీ, ఎస్టీల వెనుకబాటుతనంపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అసెంబ్లీలో గళమిప్పారు. కోవూరు నియోజక వర్గం లోని దళిత, గిరిజన సమస్యలను ఆమె సోమవారం శాసనసభలో ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో ఉన్న 138 గిరిజన కాలనీలలో దాదాపు 30 వేల వరకు గిరిజను లున్నారని, వారిలో 90 శాతానికి పైగా దారిద్ర్య రేఖకు గువన ఉన్నారని గిరిపుత్రల దయనీయ జీతాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. నిరక్ష్యరాస్యత అవగాహనా రాహిత్యం తోపాటు చాలా మంకి ఆధార్‌కార్డులు లేని కారణంగా కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నారన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. గిరిపుత్రుల దీన స్థితి చూసి ఇందుకూరుపేట మండలంలో తన చొరవతో 500కు పైగా ఆధార్ కార్డులు చేయించిన విషయాన్ని వివరించారు. సచివాలయ స్థాయిలో ఓ నోడల్ ఆఫీసర్‌ను ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సామాజికంగా వెనుకబడ్డ గిరిజనుల కోసం యువగళం పాదయాత్ర సందర్భంగా యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న మంత్రి లోకేష్ హామీ అమలు చేసి యానాదులను ఆదుకోవాలని అభ్యర్ధించారు. పొట్ట కూటి కోసం వలస బాట పడుతూ.. సంచార జీవితం గడిపే యానాదులకు ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ద్వారా చేపల వేటకు వలలు, సైకిళ్ళు, ఆటోలు అంంచాలని కోరారు. గత ఐదేళ్లలో మాటలు తప్ప దళితులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే ఏ పథకం అమలుకు నోచుకోలేదన న్నారు. దళిత బిడ్డల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ అంంచి ఉపాధి అవకాశాలు చూపించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో 120కి పైగా ఉన్న దళిత కాలనీలలో పాతికేళ్ల క్రితం ప్రభుత్వం కట్టించిన పక్కా గృహాలు శిథిలావస్థకు చేరాయని, కొత్తగా పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఇళ్ళు లేక రోడ్ల పక్కన, కాలువల పక్కన గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న దళిత, గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి యత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మర్రిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పడమటి వారి పల్లిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించారని నమోదైన కేసులో నిందితుడు ఎడమ కంటి వెంకటేశ్వర్లు(25)పై ఆరోపణలు సాక్ష్యాధారాలతో రుజువు కావడంతో నిందితునికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష, 25వేల రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ సోమవారం తీర్పు చెప్పారు. నిందితుడి దుశ్చర్యను అడిగినందుకు ఆగ్రహించి బాధిత బాలిక బంధువులపై దాడి చేసినట్లు నమోదయిన అభియోగం సాక్ష్యాధారాలతో రుజువైనందున ఇదే కేసులో నిందితులైన ఎడమ కంటి రమణమ్మ, ఎడమ కంటి ఓబయ్య, ఎడమ కంటి నాగార్జున, ఎడమ కంటి మహేష్‌లకు ఒక్కొక్కరికి 2వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. కేసువివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపాడు మండలం, పడమటి వారి పల్లి గ్రామస్తుడైన నిందితుడు ఎడమ కంటి వెంకటేశ్వర్లుకు అదే గ్రామ వాసి అయిన ఒక 14 సంవత్సరాల మైనర్ బాలికపై కన్ను పడింది. ఈ నేపథ్యంలో ఇంటిలో ఒంటరిగా బాలిక ఉన్నదని గమనించిన నిందితుడు వెంకటేశ్వర్లు 2016 మార్చి7 ఉదయం 11-30 గంటల సమయంలో బాధిత బాలిక ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి ఆమె చేయి పట్టుకొని తన కోరిక తీర్చమని లైంగిక దాడి యత్నానికి ప్రయత్నించాడు. ఈ సంఘటనతో భయభ్రాంతులకు గురైన బాధిత బాలిక ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు, బంధువులకు చెప్పింది. ఈ సంఘటనపై వారు నిందితుడిని ప్రశ్నించడంతో మిగతా నలుగురు నిందితులు వారిపై దాడికి ప్రయత్నించారని ఆరోపణ. జరిగిన సంఘటనపై బాధిత బాలిక తండ్రి మర్రిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడువెంకటేశ్వర్లుపై మిగతా నలుగురిపై కేసు నమోదు చేసి అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం న్యాయమూర్తి పై తీర్పు చెప్పారు. కేసును అప్పటి మర్రిపాడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వైవీ సోమయ్య దర్యాప్తు చేశారు. ఈ కేసులో కోర్టులైజన్ ఆఫీసర్‌గా ఏఎస్ఐ ఎం.అహమ్మద్ బాదుషా వ్యవహరించారు.

# ఉపాధ్యాయిని నాగేశ్వరమ్మకు రవీంద్రబారతిలో పురస్కారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయినిగా అత్యంత అంకితభావంతో బోధనలు గావిస్తూ ప్రభుత్వం నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పార్లపల్లి నాగేశ్వరమ్మ రచయితగా రాణిస్తూ తన ప్రతిభతో అనేక పురస్కారాలు పొందడంతోపాటు ఆమె ప్రతిభా,నైపుణ్యాలతో ఇటీవల అంతర్జాతీయస్థాయిలో కలంఛాంపియన్‌గా ఎంపికై అరుదైన పురస్కారాన్ని ఆన్‌లైన్‌ద్వారా పొందగా ఆమెకు అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో విమలసాహితీ సంస్థ ద్వారా ఉత్తమ అవార్డు బహూకరించి ఘనంగా సన్మానించి పురస్కారం అందించారు. ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన రిటైర్డ్ టీచర్ పార్లపల్లి సుబ్బరాయుడు-రత్నమ్మల కుమార్తె కోలా శ్రీహరిబాబు సతీమణి అయిన నాగేశ్వరమ్మ నెల్లూరులోని కార్పోరేషన్‌స్కూల్లో ఉపాధ్యాయినిగా పనిచేస్తుంది. ఆమె అటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ తీరికవేళ్ళల్లో అనేకానేక రచనలు చేస్తూ పలు సంస్థల నుండి ప్రశంశాపురస్కారాలు అందుకుంటూ ఆకాశవాణి రేడియో ద్వారా కూడా ఆమె కవితలు జనాలకు విన్పించారు. అనేక పత్రికల్లో ఆమె ప్రావీణ్యతారచనలను ప్రచురించారు. కాగా హైదరాబాదు కేంద్రంగా 'కలంస్నేహం' అనే ఒక సంగీత, సాహిత్య సామాజికసేవా సంస్థ అంతర్జాతీయస్థాయిలో అనునిత్యం సాహితీవేత్తలను, సంగీత కళాకారులను ప్రోత్సహిస్తుంటారు. పార్లపల్లి నాగేశ్వరమ్మఅనతికాలంలోనే 50రచనలు చేసి అద్వితీయప్రతిభ కనబరిచారు. దాంతో ఆమెను కలంఛాంపియన్‌గా ఎంపికచేసి బిరుదు ప్రదానం చేసిన శ్రీమాన్ గోపాలాచార్య ఆన్‌లైన్‌లో ప్రశంశాపత్రం అందజేసిన విషయం విధితమే. సాహిత్యాభిలాషతో తాను రచనలు చేస్తుండగా విమల సాహితీసంస్థవారు శాసనసమండలి సభ్యులు గోరటి వెంకన్న చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. తనకు కలంఛాంపియన్ బిరుదు రావడం, గోరటి వెంకన్నద్వారా పురస్కారం అందుకోవడవ అత్యంత సంతోషదాయకంగా ఉందని నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ బిరుదుపొందిన, ఏపికాట్యా జిల్లా ఉపాధ్యక్షురాలుగా కూడా అత్యం చురుగ్గా ఉంటున్న నాగేశ్వరమ్మకు ఈ బిరుదు రావడం పట్ల పలువురు సహచర ఉపాధ్యాయులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు, కాట్వా ప్రతినిధులు బంధుమిత్రలు, అభిమానులు అభినందనలతో ప్రశంశలఝల్లు కురిపించారు. ఆమె ప్రజ్ఞ, విధులపట్ల చిత్తశుద్ధి, నాయకత్వపటిమ, భర్త, కుటుంబసభ్యులు, బంధుమిత్రల ప్రోత్సాహంతో మరింతగా భవిష్యత్తులో ప్రోత్సాహకాలు, పురస్కారాలు, బిరుదులు పొందాలని వారంతా ఆకాంక్షించారు.



# రూరల్ ఎమ్మెల్యేతో మిస్ నెల్లూరు విన్నర్స్ భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఇటీవల ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన మిస్సింగ్ నెల్లూరు పోటీల్లో రన్నర్స్‌గా నిలిచిన స్నిగ్ధ జాస్మిన్, మూడవ స్థానం సంపాదించిన నవీన ఐదవ స్థానంలో నిలిచిన శ్వేతా తదితరులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో సోమవారం సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మిస్ నెల్లూరు పోటీల వివరాలను ఎమ్మెల్యే కోటంరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిహారిక, ఆర్గనైజర్ సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పరిష్కారం చేస్తాం : తహశీల్దార్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొత్తూరులో ఉన్న మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. బాధితులు పలు సమస్యలపై తమకు అర్జీలు సమర్పించాలని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రబాబు, మండలసర్వేయర్ హరినాథ్, పలు శాఖల అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడి చేసిన వారిని వదిలేసి

# హిందువులపై అక్రమ కేసులు పెట్టడం దారుణం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రశాంతంగా జరుగుతున్న విరభద్ర స్వామి పారు వేట ఉత్సవంలో హిందూ వుల దాడి చేసి వారి మీదనే అక్రమ కేసులు పెట్టడం అత్యంత దారుణం అంటూ ఈనెల 4వ తేదిన రాయచోటీలో జరిగిన ఘటన ను నిరసిస్తూ సోమవారం నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ నుంచి నిరసన ర్యాలీ నిర్వహించాయి హిందూ సంఘాలు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా.. రాయ చోటిలో జరిగిన ఘటనలో అన్యాయంగా పోలీసులు హిందువులమీద కేసులు నమోదు చేసారని తక్షణమే ఈ కేసులు ఎత్తి వేయాలని హిందూ చైతన్య వేదిక నాయకుడు మహేష్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఎన్నో తరాలుగా జరుగుతున్న వీరభద్ర స్వామి పారువేట కార్యక్రమం పై రాళ్ళు రువ్వి దాడులు చేయడం దుర్మార్గం అన్నారు. కేసులు తక్షణం ఎత్తివేయాలి. సురేంద్ర రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకుడు. భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్న వీరభద్ర స్వామి పారు వేట కార్యక్రమంలో అల్లర్లు సృష్టించిన వారిని వదిలి వేసి అమాయకులైన హిందూవుల్ పై కేసులు పట్టడం ఏమీ న్యాయం అన్ని ప్రశ్నించ్చారు. బీజేపీ సీనియర్ నాయకుడు సురేంద్రరెడ్డి అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ విశ్వాహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్ హిందూ చైతన్య వేదిక కార్యకర్తలు నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్‌లో అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అమరావతిలోని అసెంబ్లీ బిల్డింగ్‌లో జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పాసిం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, కాకర్ల సురేష్, నెలవల విజయ శ్రీ, కావ్య కృష్ణా రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. టీడీపీ అభ్యర్థులుగా బీద రవిచంద్ర, బిటి నాయుడు, కావలి గ్రీష్మ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో ఇతర జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.


# రెండోసారి ఎమ్మెల్సీగా బీద రవిచంద్ర



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రని ఎమ్మెల్సీగా రెండవ సారి నియమించిన శుభ సందర్భంగా నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చడంతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు నన్నేసాహెబ్, కొండూరు పాల్ శెట్టి, మాతంగి కృష్ణ, ఊరందరూ సురేంద్రబాబు, కప్పిర రేవతి, విజయమ్మ, ఉప్పు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- తహసిల్దార్ కార్యాలయ ఎదుట ధర్నా
- రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ : వైసీపీ




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుం దని వైఎస్ఆర్సిపి నాయకులు ఆరోపించారు. మండల కేంద్రమైన విడవలూరులో కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ సోమవారం అంకమ్మ దేవాలయం సెంటర్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు రైతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వ హించి తహసిల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకు లు మాట్లాడుతూ.. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతులకు స్థిరీకరణ నిధి కింద 3వేల కోట్ల రూపాయలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కేవలం అందులో పది శాతం మాత్రమే అంటే 300 కోట్లు మాత్రమే ధరల స్థిరీకరణ నిధి కింద ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపిం చారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని పుట్టుకు 19720 మద్దతు ధర కల్పిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం కేవలం ఇప్పటికీ విడవలూరు మండ లంలో 100 పుట్లకు మించి కొనుగోలు చేయలే దని తెలిపారు. చంద్రబాబు గతంలో వ్యవసా యం దండగని చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ మాటలను దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పటా పంచలు చేస్తూ వ్యవసాయం పండగని నిరూపించాలని అదే జగన్మోహన్ రెడ్డి పరిపాలన కూడా రైతులకు అండగా చేసిందని గుర్తు చేశా రు. కేవలం రైతుల కొరకు దివంగత నేత ఎన్టీఆర్, దివంగత నేత రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డిలు మాత్రమే పని చేశారని చంద్రబాబు అబద్ధాలు చెప్పటం అలవాటు చేసు కుని రైతులను మోసం చేశారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం వరి కోతలు జోరు అందుకున్న తరుణం లో కొనుగోలు కేంద్రాల వద్ద గోతాములు కూడా అందించలేని కూటమి ప్రభుత్వం రైతులను ఏ విధంగా పట్టించుకుంటుందని ప్రశ్నించారు. చంద్ర బాబు అబద్దాలు చెప్పి ఎన్నికల్లో విజయం సాధించటం అలవాటేనని ఈసారి కూడా రైతు లకు మాయమాటలు చెప్పి వారిని మోసం చేసేం దుకు సిద్ధమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షుడు అచ్యుత్ కుమార్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, మాజీ డిఏబి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబురెడ్డి, నాయకులు మావు లూరు శ్రీనివాసులురెడ్డి, అనపల్లి ఉదయ భాస్కర్, సురేందర్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ప్రసాదు జనార్దన్‌రెడ్డి చెంచురత్నం తిరుపతి మల్లికార్జున రావు, శ్రీధర్, మస్తానయ్య వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు జయంతి, అనంతమ్మ, ప్రమీలమ్మ, యానాద్‌రెడ్డి, షాహుల్, షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన భూగర్భ డ్రెయిన్ పనులను పూర్తి చేయండి




## కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా అన్ని గృహాలు భూగర్భ డ్రైను కనెక్షన్ కు అనుసంధానం అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎల్ అండ్ టి కంపెనీ, మెగా కంపెనీ ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్ అధికారులు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో కలిసి కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వారాంతపు సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా భూగర్భ డ్రయిను వ్యవస్థ పనులను వేగవంతం చేయాలని, అన్ని గృహాల డ్రెయిను కాలువలను భూగర్భం ద్వారా అనుసంధానం చేసి మురుగు నీటి శుద్ధి కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహాల యజమానుల నుంచి సంభంధిత కనెక్షను పనుల నిర్వహణకు అవసరమైన మొత్తాలను వారి స్వంత ఖర్చులతో ప్రారంభించాలని సూచించారు.భూగర్భ డ్రైను కనెక్షన్ ఉంది కూడా ఇప్పటివరకు అనుసంధానం చేయని కమర్షియల్ భవనాలను గుర్తించి వెంటనే కనెక్షన్లను ఇవ్వాలని, సుముఖంగా లేని సంస్థలను సీజ్ చేస్తామని హెచ్చరించాలని సూచించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన స్థానిక అల్లీపురం, జె.ఆర్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ ప్రాంతాల మురుగు నీటి శుద్ధి కేంద్రాలకు భూగర్భ డ్రైను కాలువలను అనుసంధానం చేసే చర్యలను పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు.తాగునీటి కుళాయి కనెక్షన్ల పనులను మెగా కంపెనీ ఆధ్వర్యంలో వేగవంతం చెసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈలు శేషగిరిరావు, రహంతూజాని, ఏఈలు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహా యాగ ఫౌండేషన్ సేవలు అమోఘం : చైర్ పర్సన్ సుప్రజ




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పేదలకు పోషికాహారం అందచేస్తున్న మహా యాగ ఫౌండేషన్ సేవలను బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి ప్రశంసించారు. బుచ్చి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహాయాగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలింతలకు గుడ్లు, అరటిపళ్ళు, బిస్కెట్లు, ప్రోటీన్ పౌడర్, వేరుశనగ ముద్దలు, పెరుగు అన్నం, పంపిణీ చేసిన కార్యక్ర మంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. హాస్పిటల్ సూపరిటెండెంట్ డాక్టర్ పద్మజతో కలిసిఆమె బాలింతలకు పౌష్టికాహార కిట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలెప్మెంట్ కమిటీ సభ్యులు కోదండ రామిరెడ్డి, డాక్టర్లు జె వెంకటేశ్వర్లు, డాక్టర్ సహన, ల్యాబ్ టెక్నీషియన్లు రవితేజ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# రంగనాథుని ఆలయంలో ధ్వజారోహణం

- శేషవాహనంపై దర్శనమిచ్చిన రంగనాథుడు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం తెల్లవారు జామున ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థానం నందు ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా పద్మశాలి బహుత్తమ సంఘం తరపున కోలాటి శ్రీనివాసులు తదితరులు వ్యవహరించారు. శ్రీ స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేసి మంగళవాయిద్యాల మధ్య ధ్వజస్తంభాన్ని దర్భతో చేసిన పవిత్ర దర్భాన్ని, వస్త్రాన్ని ధ్వజస్తంభానికి అలంకరించి ప్రత్యేక పూజలు చేసారు. దూపదీప నైవేద్యాన్ని సమర్పించి ధ్వజారోహణ నిర్వహించారు. తరువాత శ్రీ స్వామి అమ్మవార్లను ఉత్సవంగా పురవీధుల్లో ఊరేగించారు. రాత్రి శేషవాహనంపై దర్శనమిచ్చిన శ్రీమన్నారాయణుడుని భక్తులు దర్శించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంకు కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన చైర్మెన్ మంచికంటి శ్రీనివాసులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది ఇంకా భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# 14 నుంచి విగ్రహ ప్రతిష్ట మహొత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీపోతురాజు సమేత గంగమ్మతల్లి శిఖర, కలశ, నూతన విగ్రహా ప్రతిష్ట మహొత్సవాలు ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సోమవారం ఓ ప్రకనటలో పేర్కొన్నారు. 14న గణపతి పూజ, పుణ్యహవచనం, రక్షాబంధనం, వాస్తుమండపారాధన, సాయంత్రం అంకురారోపణ, అగ్ని ప్రతిష్ఠ, క్షీరాధి, జలాధివాసములు, 15న ప్రత్యేక హొమాలు, ప్రతిష్ట విగ్రహాల గ్రామోత్సవం, సాయంత్రం క్షీరాభిషేకం, 16న ప్రతిష్ట శాంతిహొమాలు, యంత్ర, విగ్రహ, ప్రాణ, శిఖర, కలశ ప్రతిష్ట, మహాకుంబాభిషేకం, పూర్ణాహుతి, అమ్మవారి గ్రామోత్సవం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి రూ.5 లక్షలు, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య రూ.2లక్షలు, మాజీ జడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి రూ.లక్ష, జడ్పీటీసీ మోడి రామంజనేయులు రూ.50వేలు, గ్రామస్తులు. ఇతర దాతలు ఆర్థికసాయం అందజేశార న్నారు. ఆ ఈ ఉత్సవాలకు గ్రామం తోపాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# బీదను సన్మానించిన టీడీపీ యువ నాయకులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను సోమవారం అమరావతి సచివాలయంలో ఉదయగిరి ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపి సన్మానించారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి తెలుగ దేశం పార్టీకే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, సీతారామపురం మండల టీడీపీ కన్వీనర్ కప్పా ప్రభాకర్రాజు, టీడీపీ నాయకులు చింతనబోయిన శివకృష్ణ, ప్రవీణ్. నాగేశ్వరరావు తదఇతరులు పాల్గొన్నారు.

# కాట్వా ఆధ్వర్యంలో 35మంది ఉపాధ్యాయులకు సత్కారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయసంఘం (ఏపీకాట్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లాలో తమ యూనియన్‌కు చెందిన 35మంది ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించి మహిళాదినోత్స శుభాకాంక్షలు తెలిపామని, ఎంతో సంతోషకరంగా ఉందని ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. నెల్లూరుకు చెందిన కంటే రాజేశ్వరి, కంటే వెంకటరమణమ్మ, కొలగాని జ్యోతి, కొలగాని వెంకటసుభాషిణి, కొలగాని వెంకటేశ్వరి, కొలగాని లక్ష్మి, నలిశెట్టి భాగ్యలక్ష్మి, కొండేటి లత, భువనేశ్వరం శారద, ఎస్.రాజ్యలక్ష్మి, శెట్టిపల్లి రమ్య, ఆత్మకూరుకు చెందిన ముద్దం అంజనీదేవి, చెముడూరు రమాదేవి, యడమ లక్ష్మి, మలిశెట్టి సుమలత, కొత్తపల్లి మనోరమ, పాపిశెట్టి మణి, జి.జమునారాణి, సర్వేపల్లి మాధవి, సర్వేపల్లి నియోజకవర్గంకు చెందిన బట్టరుశెట్టి మాధవి, అచ్యుత వరలక్ష్మి, కూరాకు విజయ, లక్కాకుల హైమావతి, చవనా సులోచనాలను, కావలి నియోజకవర్గంలో పలువురు ఉపాధ్యాయినిలను కార్యక్రమంలో శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించామన్నారు. ఆత్మకూరులో ఏపికాట్వా అధ్యక్షుడు కొలగాని పెంచలయ్య, ప్రధానకార్యదర్శి కొండమూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించామని సుబ్బారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, శ్రీరామ్‌లాయర్ చేతులమీదుగా ప్యాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విశిష్టఅతిధి డెల్టాహాస్పిటల్ అధినేత డాక్టర్ పోకల రవి, కాట్వా జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటరామ్మోహన్, జిల్లా గౌరవాధ్యక్షుడు వడ్ల విష్ణుమోహన్, జిల్లా సహాధ్యక్షుడు దర్శి వెంకటేశ్వరరావు, సర్వేపల్లి అధ్యక్షుడు మెరిమిశెట్టి శివశంకర్, గౌరవాధ్యక్షుడు శీలం రమేష్, పెద్ది శ్రీహరి, ఆత్మకూరు అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు కొలగాని పెంచలయ్య, కొండమూరు శ్రీనివాసులు, ఆర్థికకార్యదర్శి ఊచా చలపతి, ఉపాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనివాసులు, నాయకులు పార్లపల్లి సుధాకర్‌రావు, రాష్ట్రకమిటీ సభ్యులు డాక్టర్ గునుకుల శివయ్య, జిల్లా సహాధ్యక్షుడు నల్లగండ్ల మురళీకృష్ణ, దర్శి వెంకటేశ్వర్లు, పరుచూరు అమరేంద్ర, పున్నపు చంద్రశేఖర్, ఆవుల శ్రీనివాసులు, కిన్నెర సుధాకర్, శెట్టిపల్లి రవీంద్రబాబు, శింగంశెట్టి శ్రీరామ్, తిరుపతి వెంకటశేషయ్య, అమిరిశెట్టి హజరత్తయ్య, కోట అనిల్‌కుమార్, పున్నపు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు. మహిళాదినోత్సవ స్ఫూర్తితో మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, ఉపాధ్యాయినిలు మరింతగా భవిష్యత్తులో ఉత్తమ అవార్డులు పొందాలని కమతం సుబ్బారావు ఆకాంక్షించారు. మహిళలను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా తాము క్రమం తప్పకుండా ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సుబ్బారావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు కాట్వా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదలకు ఇంటిస్థలాలు కేటాయించాలి : సీపీఐ నేత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అర్హులైన పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు కేటాయించాలని ఆత్మకూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి యామాల మధు కోరారు. ఈమేరకు సోమవారం ఆత్మకూరు పట్టణ సీపీఐ కమిటీ ఆధ్వర్యంలో పలువురు పేదలతో కలిసి స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనికి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ముందు కూటమినేతలు సూపర్‌సిక్స్ కార్యక్రమం అంటూ అర్హులైన పేదలందరికి ఇంటిస్థలాలు ఇస్తామని, గ్రామాల్లో మూడుసెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు వంతున ఇస్తామన్నార న్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు నాలుగులక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారని ఆయన తెలిపారు. కాగా కూటమి అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచినా ఏ ఒక్కరికీ ఇంటిస్థలం కేటాయించలేదని, దరఖాస్తులు చేసుకున్న పేదలు కార్యాలయాల చుట్టూరా తిరుగుతున్నారని మధు పేర్కొన్నారు. ఇది కూటమి ప్రభుత్వ వైఫల్యమని ఆయన విమర్శించారు. హామీలిచ్చిన నేతలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీలేదని, విద్యార్థులకు నగదు ఇవ్వలేదని, వారిని విద్యాసంస్థల్లో ఫీజులు చెల్లించాలని వత్తిడిచేస్తున్నారన్నారు. టిడ్కో గృహాల్లో వసతులు కల్పించాలని, పేదలకు ఇంటిస్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కన్వీనర్ జంగం నాగరాజు, నాయకులు టి.మాధవరావు, టి.నరశింహులు, కృష్ణయ్య, చెంచయ్య, పలువురు పేదలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌కు నాలుగు ఆర్జీలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి నాలుగు ఆర్జీలు అందినట్లు తహసీల్దారు సుభద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రీవెన్స్‌లో అందిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సామాజిక తనిఖీ గ్రామసభలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో జరుగుతున్న 17వ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభలు మంగళవారం నుంచి ఈనెల 17వ తేదీ వరకు జరుగుతాయని ఏపీవో బీ.శ్రీ నివాసులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11న పుల్లాయపల్లి, జీ. అయ్యవారిపల్లి, జీ.చెరువుపల్లి, 12న ఆర్లపడియ, శకునాలపల్లి, నేలటూరు. 13న కృష్ణంపల్లి, గన్నేపల్లి, 14న జీ.చెర్లోపల్లి, 16న ఉదయగిరి, కొండాయపాళెం, బండగానిపల్లి, 17న దాసరిపల్లి, తిరుమలాపురం, వెంగళరావునగర్, అప్పసముద్రం, గండిపాళెం పంచాయతీల్లో గ్రామసభలు జరుగుతాయని ఆయన తెలిపారు.

# ధాన్యంకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పండించే ధాన్యం అమ్మకానికి ప్రభుత్వం పలు ప్రయోజనాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని ఆత్మకూరు తహశిల్దారు వి.సుధీర్ కోరారు. సోమవారం స్థానిక సిండికేట్‌రైతుసేవాసహకారసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించాలని కనీసమద్ధతుధర 19720, 19550 రూపాయలుగా నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారని, తేమశాతాన్ని కూడా సరళీకృతం చేశారని, గోతాలు, రవాణా వ్యయం ప్రభుత్వమే భరించేలా నిర్ణయించిందని, అమ్మకం జరిగిన 24గంటలు లేదా 48గంటల్లోనే వారికి పైకం చెల్లిస్తున్నారని తహశిల్దారు పేర్కొన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులమాటలు నమ్మి ప్రవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించరాదని ఆయన కోరారు. మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ప్రసంగిస్తూ ఆత్మకూరు మండలంలో 11ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రైతులు తప్పకుండా ఇకెవైసి చేయించుకోవాలని, వారికే కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే అవకాశం ఉందని, సమీప రైతుసేవాకేంద్రాల్లో రైతులు షెడ్యూలింగ్ చేయించుకోవాలని, గతంలోలాగా లారీలు రావడంలో జాప్యం, రవాణాలో జాప్యం, అన్‌లోడింగ్‌లో జాప్యం ఉండబోదని, జిపిఎస్ విధానంలో వాహనాల సమాచారం నిత్యం నమోదవుతుందని, ఏమాత్రం ఆలస్యం జరిగే అవకాశం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వం రైతులకు ధాన్యం అమ్మకాల్లో ప్రయోజనకరంగా ఉండేలా, తమ ధాన్యానికి గిట్టుబాటు లబించేలా ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. రైతుసంఘం జిల్లా, మండల నాయకులు మూలి వెంగయ్య, లక్కు కృష్ణప్రసాద్‌లు ప్రసంగించారు. రైతుల ధాన్యాన్ని లారీలకు లోడింగ్ చేసేందుకు ప్రభుత్వం ఇచ్చే నగదు ఏమాత్రం సరిపోదని, అదీగాక కూలీల లభ్యం కావడం లేదని వారు పేర్కొన్నారు. రైతులు కూడా ఇదే అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని తహసిల్దార్ సుధీర్, ఏవో కిషోర్‌బాబులు పేర్కొన్నారు. కూలీల వ్యయం వలన రైతులకు నష్టం వస్తుందని రైతులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిండికేట్ రైతుసేవా సహకార సంఘ అకౌంటెంట్ ఎం.ఆనంద్, ఎంపీఈవోలు రేణుక, ఇంద్రాణి, రైతులు చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, ఇప్పగుంట శివారెడ్డి, చిట్టమూరు సుబ్బారెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపే వైసీపీ 'యువతపోరు'

## విజయవంతం చేయాలి : వైసీపీ నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు నాయుడు సర్కార్‌పై నిరస నగళం తెలిపేందుకు వైఎస్‌ఆర్‌పి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నెల్లూరులో యువతపోరు కార్యక్రమం నిర్వహించతలపెట్టామని, అందరూ అధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరుకు చెందిన జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో యువతపోరు వాల్‌పోస్టర్లను డాక్టర్ ఆదిశేషయ్య తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ.. వైఎస్ జగన్మో హన్‌రెడ్డి పిలుపుమేరకు జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రమైన నెల్లూరులో యువతపోరు నిర్వహించనున్నామన్నారు. త్రైమాసికాలుగా ఫీజ్‌రీయంబర్స్‌మెంట్, వసతిదీవెన ద్వారా 4600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన నిరుద్యోగభృతి ఇవ్వాలని, కొత్తమెడికల్‌కాలేజీల ప్రవేటీకర్ యత్నాలు ఉపసంహరించుకోవాలని, పేద విద్యార్థులకు వైద్యవిద్య అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్లతో యువతపోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, యువత, విద్యార్థులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఆదిశేషయ్య కోరారు.

### కాశీనాయన ఆశ్రమకూల్చివేత తగదు

కడపజిల్లా బద్వేలు నియోజకవర్గంలోని నల్లమల అటవీప్రాంతంలో అవధూత కాశీనాయన ఆశ్రమాన్ని కూటమి ప్రభుత్వం కూల్చివేసే చర్యలు తగవని డాక్టర్ ఆదిశేషయ్య, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి తదితరులు పేర్కొన్నారు. నిత్యాన్నదానం జరిగే ఈ ఆశ్రమాన్ని కూల్చివేయడం దుర్మార్గమన్నారు. సనాతనధర్మం గురించి పదేపదే మాట్లాడే డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ ఆశ్రమ కూల్చివేతను నిలిపివేయాలని, దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా ఈవిషయమై చొరవచూపాలని వారు కోరారు. గత 30సంవత్సరాలుగా అనార్థులను ఆదుకుంటున్న ఆశ్రమాన్ని కూల్చివేసే చర్యలు ఆపాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, అంద్రా సుబ్బారెడ్డి, మతీవుర్, తోడేటి మణి, కొప్పోలు వెంకటేశ్వర్లు, పాలేటి వెంగళరెడ్డి, నాగా సుబ్రహ్మణ్యంరెడ్డి, గోవర్ధన్, పలువురు యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.